www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 6 జులై 2025
5
వైఎస్ఆర్



20 నుంచి రక్తదాన వారోత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : రక్తదానంపై అవగాహన పెంపొందించేందుకు, జిల్లాలో రక్త కొరతను తగ్గించేందుకు జిల్లాలో రక్త దాతలు ఈనెల 20 నుంచి 26 వరకు నిర్వహిస్తున్నట్లు రక్త సేకరణ స్వచ్ఛంద సంస్థల పేర్కొన్నాయి. శనివారం ప్రెస్ క్లబ్‌లో వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త దానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా తీసుకుని, సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరాలను వికసిత ఫౌండేషన్, జెబివిఎస్ ది ప్రెజర్స్ సేవా సమితి, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్, శ్రీ సావిత్రిబాయి పూలే సేవా సమితి, అమ్మత హస్తం సేవా సమితి, సీతారెడ్డి సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్, కేర్ క్లబ్ ఫౌండేషన్, వింగ్స్ ఆఫ్ హ్యుమానిటీ వంటి సంస్థలు కలసి సమిష్టిగా నిర్వహించనున్నాయని చెప్పారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అరవింద్, సుబ్బయ్య, అశోక్, నవీన్, సునీల్, దుర్గా, గణేష్ పాల్గొన్నారు.

'గంగ' కడ'గండ్లు' తీరేనా!

ఏడు కిలోమీటర్లలో ఏడు గండ్లు
ఐదేళ్లుగా రూ.50 కోట్ల మంజూరుకు నిరీక్షణ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలోని కాల్వకు కడగండ్లు తొలగడం లేదు. ఫలితంగా ఎస్ఆర్-1 ఎస్ఆర్-2, బ్రహ్మసాగర్, ఎగువ సగిలేరు, దిగువ సగిలేరు ప్రాజెక్టుల పరిధిలోని రెండు లక్షల ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలోని శ్రీశైలం జలాశయానికి భారీ వరద నేపథ్యంలో జిల్లాలోని తెలుగుగంగ ఇంజినీరింగ్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కర్నూలు జిల్లాలోని వెలుగోడు రిజర్వాయర్ నుంచి 10 రోజుల వ్యవధిలో బ్రహ్మసాగర్ కాల్వ ద్వారా నీటి విడుదలకు రంగం సిద్ధమైంది. గురువారం తెలుగుగంగ ప్రాజెక్టు ప్రభావిత కేంద్రమైన మైదుకూరు నియోజకవర్గ కేంద్రంలో కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులు సమావేశం ప్రోగ్రెస్ నిర్వహించారు. వెలుగోడు రిజర్వాయర్ నుంచి సున్నా కిలోమీటర్ నుంచి 98.5 కిలోమీటర్ వరకు ఐదు రీచ్‌ల్లో 2.5 కిలోమీటర్ల మేర కాల్వకు సిమెంట్ లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. కడప జిల్లా సరిహద్దు నుంచి 98.26 కిలోమీటర్ నుంచి 105వ కిలోమీటర్ వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర సిమెంట్ లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. దశాబ్దాల తరబడి కాల్వకు లైనింగ్ పనులు చేపట్టని కారణంగా ఏడు కిలోమీటర్ల వ్యవధిలో ఏడు చోట్ల గండ్లు, లీకేజీల సమస్య వెంటాడుతోంది. ప్రతిఏటా వర్షా కాలంలో కొండచరియలు విరిగి పడడం, వరదలకు కొట్టుకు వచ్చిన ఒండ్రుమట్టి పెద్దఎత్తున పేరుకుపోవడం, అక్కడక్కడా మలుపుల దగ్గర కాల్వ కోతకు గురికావడం పరిపాటిగా మారింది. ఐదు వేల క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన కాల్వకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా 1200 క్యూసెక్కుల నుంచి 2,500 క్యూసెక్కుల నీటి సరఫరాకు పరిమితం కావాల్సివస్తోంది. ఫలితంగా 10 రోజుల్లో నిండిపో వాల్సిన బ్రహ్మసాగర్ రిజర్వాయర్ 21 రోజులకు పైగా సమయం తీసుకుంటోంది. శ్రీశైలానికి పోటెత్తిన వరద నిలిపివేయడంతో అక్కడి నుంచి నీటిని తీసుకోవడానికి సాంకేతిక అడ్డంకుల కారణంగా బ్రహ్మసాగర్, ఎగువ సగిలేరు, దిగువ సగిలేరు ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో నింపడానికి అవకాశం లేకుండా పోతోంది. 2014-2019 టిడిపి సర్కార్ హయాం నుంచి తెలుగుగంగ గండ్లు పూడ్చివేత, కాల్వ లైనింగ్ పనులకు రూ.50 కోట్లను మంజూరు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. బ్రహ్మసాగర్ లీకేజీ మరమ్మతు పనులకు దశాబ్దాల తరబడి ఆమోదం లభించలేదు. ఫలితంగా బ్రహ్మసాగర్ రిజర్వాయర్ పరిధిలోని 1.75 లక్షల ఎకరాలు, ఎగువ సగిలేరు పరిధిలో 12 వేలు, దిగువ సగిలేరు పరిధిలో 12 వేలు, 125 చెరువుల కింద 12 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు నోచుకోని పరిస్థితి కొనసాగుతోంది.



తెలుగుగంగ కాల్వకు పడిన గండ్లు

రూ.25 కోట్లతో ప్రతిపాదనలు అందజేశాం

తెలుగుగంగ కాల్వ మరమ్మతులకు సంబంధించి రూ.25 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నిధులను విడుదల చేసిన వెంటనే తెలుగుగంగ కాల్వ పనులతోపాటు ఎస్ఆర్-2, తెలుగుగంగ కుడి కాల్వ గేట్లకు మరమ్మతులు చేపడతాం. కాల్వ, గేట్ల లీకేజీ సమస్య పరిష్కారమవుతుంది.

- డి.వెంకటరామయ్య, ఎస్ఇ, తెలుగుగంగ, కడప.

సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం
ఐక్య కార్మిక సంఘాల బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లాలో జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, యుటియుసి జిల్లా నాయకులు సుబ్బరాయుడు, టియుసి నాయకులు రమణయ్య పిలుపునిచ్చారు. శనివారం ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని సెవెన్ రోడ్స్ దగ్గర ఉన్న ఆర్‌డిఒ కార్యాలయాల దగ్గర నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఎన్జీఓ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, ఎర్రముక్కపల్లి సర్కిల్, మహవీర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని చెప్పారు. లేబర్ కోడ్‌ల అమలు వల్ల కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల పని గంటలను సైతం పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్తూ ఆదాని అంబానీ వర్గాల వారికి సేవలు తగ్గిస్తూ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన మోడీ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 9న సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమ్మె జయప్రదానికి జిల్లాలో అన్ని రంగాల కార్మిక వర్గాలను సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు రెడ్డి, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి, నగర అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి లింగన్న, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నాయకులు రవి , ప్రకాష్, శ్రీరాం, ఆనంద్, పవన్ , శ్రీకాంత్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

9న సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కడప నగరంలోని విద్యుత్ భవన్ ఆవరణంలో సమ్మె కోసం ప్రత్యేకంగా ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని విమర్శించారు. బడా కంపెనీల యజమానులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమను దోచుకు తినే విధంగా చట్టాలను మారుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిస్కమ్ అధ్యక్షుడు ఎన్.శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగ మల్లయ్య, జిల్లా కోశాధికారి కె.వి. సురేంద్ర బాబు, జిల్లా నాయకులు టి.నాగేశ్వరరెడ్డి, కె.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన డిమాండ్లను కౌన్సిల్, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో యూనివర్సిటీని అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి స్థాపించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని జీవో నంబర్ 42 విడుదల చేస్తూ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు, లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా పోస్టులు భర్తీ చేసి కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ అనుమతి తీసుకోవచ్చని చెప్పారు. అధికారులు గతంలోనే అనుమతి కోసం ప్రపోజల్స్ పంపారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ అనుమతి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి యువజన నాయకుడు దేవి రెడ్డి ఆదిత్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పర్మిషన్ వచ్చేంత వరకు పోరాటం ఆగదు

ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పర్మిషన్ వచ్చేంతవరకు పోరాటం ఆగదని ఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి హెచ్చరించారు. శనివారం వైఎస్ఆర్ అండ్ ఆర్కిటెక్ యూనివర్సిటీ పై కపట ప్రేమ మానుకోవాలని విద్యార్థులు హంగర్ స్ట్రైక్ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలో 500 మంది విద్యార్థులతో 13 డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయన్నారు. 2020- 21, 2021-22 విద్యా సంవత్సరానికి సంబంధించిన సిఒఎ కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ పరిమిషన్ ఇవ్వవలసి ఉందని చెప్పారు. పది రోజుల్లో విద్యా సంవత్సరం పూర్తి అవుతున్నా ఇంకా పర్మిషన్ లేకపోవడం పై విద్యార్థులు ఆందోళనతో అడుగుతుంటే యూనివర్సిటీ అధికారులు, ఉన్నత అధికారులు అదిగో ఇదిగో అంటూ మోసం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాన్ని ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్సులు అరుణ్, నగర కార్యదర్శి తేజ, సాయి రెడ్డి, రామ్, మేఘసాయి, పవిత్ర, సుష్మ,సుధీర్, సుధాకర్, ఆదిత్య, వసంత్, సింధు, మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్ పాల్గొన్నారు.

10న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ సమావేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఈ నెల 10న మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని విసి హాల్లో మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్‌పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పేరెంట్ టీచర్ మీట్' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, ఇంటర్మీడియట్ కళాశాలలోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులతో వన్-టు-వన్ సమావేశం ఉంటుందని చెప్పారు. సమావేశంలో విద్యార్థుల మానసిక, సామాజిక స్థితి, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యం గురించి సంబంధిత క్లాస్ టీచర్ లేదా హెడ్ మాస్టర్‌తో తల్లిదండ్రులు చర్చిస్తారని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక బాధ్యత అన్న విషయాన్ని ఇందులో తెలియజేస్తారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి చాలా వివరణాత్మకంగా ఆ విద్యార్థి 6 నెలల అభివృద్ధికి సంబంధించి హోలిస్టిక్ రిపోర్టుని కుడా అందిస్తారని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ, టీచర్స్ మీటింగ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావలి అన్నారు. పాఠశాలలో సాధించిన ప్రగతి విద్యార్థుల అభ్యున్నతిక పేరెంట్స్ టీచర్స్ మెగా ఈవెంట్లు దోహద పడతాయని తెలిపారు. ఆయా పాఠశాలల వారీగా ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పాఠశాల కమిటీలు, దాతలు,తల్లిదండ్రులు భాగస్వాములై పిల్లల భవిష్యత్తుకు నూతన బాటలు వయాలని కోరారు. విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా నిర్వహించే మెగా పేరెంట్ టీచర్స్ మీట్స్ నిర్వహణ విజయవంతంగా జరిగేలా చూడాలని అందుకు మీడియా కూడా ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. సమావేశంలో జెసి అదితి సింగ్, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 18 వేల కేసులు పరిష్కారం

- రూ.14.3 కోట్లు కక్షిదారులకు చెల్లింపు

ప్రజాశక్తి - కడప : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా 24 బెంచీలను ఏర్పాటు చేసి నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 18 వేల కేసులు పరిష్కరించి రూ.14 కోట్ల 3 లక్షల 338 లు కక్షిదారులకు చెల్లించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తులు, లోక్ అదాలత్ సభ్యులు, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకున్నారని చెప్పారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేసిన న్యాయ వాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్య అధికారులకు, పత్రికా సిబ్బందికి, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, రవాణాశాఖ అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, కృతజ్ఞతలు తెలియజేశారు.

హామీల అమలుకు పోరాటాలే శరణ్యం : డివైఎఫ్ఐ


ప్రజాశక్తి -బద్వేలు : నిరుద్యోగుల కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కోసం పోరాటాలే శరణ్యమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పేర్కొన్నారు. పట్టణంలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నో ఆశలతో రాష్ట్రంలోని యువతి, యువకులు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని భుజాన వేసుకొని గత ఎన్నికల్లో గెలిపించారని పేర్కొన్నారు. వయస్సు మించిపోతున్న ఉపాధి లేక అల్లాడిపోతున్న నిరుద్యోగుల్లో కసి 2024 ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందని చెప్పారు. ప్రతి ఏడాది జాబ్ కేలెండర్ విడుదల చేసి 20 లక్షల ఉద్యోగాలని ప్రచారం చేసిన పార్టీలు నేడు అధికారం చేపట్టాయని, గత ప్రభుత్వం ఇచ్చిన ఎపిపిఎస్‌పి నోటిఫికేషన్‌లకు ఇప్పటికీ పరీక్షలు పూర్తి చేయలేదని, కానిస్టేబుల్ నియామకాలు పెండింగ్‌లోనే కొనసాగుతున్నాయని, తొలి సంతకం పెట్టిన ఏడాదికి డిఎస్‌సి పరీక్ష నిర్వహణ చేపడుతున్నారని తెలిపారు. ఖానిజాభివృద్ధి సంస్థలో రెండు ధపాలుగా 185 పోస్టులు, సంచార పశు ఆరోగ్య శాఖలో 1,962 ఉద్యోగాలు, రైస్ వాహనాలు ఎండీయూ వాహన డ్రైవర్లు 9,260, హెల్పర్లు 18,000, లిక్కర్ షాప్ సూపర్‌వైజర్లు 3,500, సేల్స్ మెన్స్ 12,363 మంది, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక దాదాపు 2.50 లక్షల మంది వార్డు, గ్రామ వాలంటీర్లను త్రిశంకుస్వర్గంలో పెట్టి పెండింగ్ వేతనాలు సైతం కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. రేషనలైజేషన్ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో 25 వేల ఉద్యోగాలు కుదిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాటాలే సరైన మార్గమని నిరుద్యోగ యువతీ, యువకులకు పిలుపునిచ్చారు.

కడపలో గంజాయి స్థావరాలపై దాడులు

- ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ శాఖ అధికారులు శుక్రవారం ఉదయం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఏడుగురు స్మగ్లర్లను అధికారులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 2.3 కిలోల గంజాయి, మూడు బైకులు, ఏడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.శనివారం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ రవికుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువతను మత్తు పదార్థాల బానిసలుగా మారకుండా అడ్డుకోవడం కోసం విస్తృత నిఘాను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణా గూర్చి సమాచారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ -19 మల్టీ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో వీరారెడ్డి డబల్ సెంచరీ చేయడంతో అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 486 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఒక వికెట్ నష్టానికి 139 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు 92.2 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 486 పరుగుల వద్ద డిక్లేర్ ప్రకటించింది. ఆ జట్టులోని కె.హెచ్. వీరారెడ్డి బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. 267 బంతులను ఎదుర్కొని 30 బౌండరీలు, 12 సిక్సర్లు సహాయంతో 251 పరుగులు (డబల్ సెంచరీ) చేశాడు. జయంతి కృష్ణ 79, సందీప్ రెడ్డి 55 పరుగులు చేశారు. కర్నూలు జట్టులోని మహిత్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. భార్గవ్ 2 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 26.0 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఆ జట్టులోని విష్ణువర్ధన్ నాయుడు 69 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని సాయి ప్రతాప్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నాడు.

వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో జరుగుతున్న వేరొక మ్యాచ్‌లో ఒక వికెట్ నష్టానికి 14 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 69.1 318 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని మన్విత్ రెడ్డి 140 పరుగులు చేశాడు. సిద్దు 74, వరుణ్ 64, చరణ్ 60 పరుగులు చేశారు. నె ల్లూరు జట్టులోని భార్గవ్ మహేష్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెం డవ రోజు ఆట ముగిసే సమయానికి 14.0 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. ఆ జట్టులోని కారుణ్య ప్రసాద్ 47 పరుగులు (నాటౌట్) చేశాడు.

ఆశా కార్యకర్తల పోస్టులకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - కడప అర్బన్ : వైద్య ఆరోగ్యశాఖ కడప జిల్లాలో ఆశా కార్యకర్తల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అర్బన్, రూరల్ పిహెచ్‌సిలలో ఆశా కార్యకర్తల ఉద్యోగ భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. వివరాలకు కడప ప్రభుత్వ వెబ్ సైట్ ను సందర్శించాలని తెలిపారు. ఈనెల 8 లోపు దరఖాస్తులు పూర్తి చేసి పిహెచ్‌సి, యుపిహెచ్‌సిలో ఉండే మెడికల్ ఆఫీసర్‌కు స్వయంగా అందించాలని పేర్కొన్నారు. దరఖాస్తు తీసుకున్నట్లు రసీదు పొందాలని తెలిపారు. 25 నుంచి 45 సంవత్సరాలు ఉన్న వివాహిత అర్హులని పేర్కొన్నారు.

ఆప్కోలో ఆషాఢం డిస్కౌంట్ సేల్స్

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆషాఢ మాసం సందర్భంగా ఆప్కో వారు అమ్మకాలపై 30 నుంచి 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఆప్కో మండల వాణిజ్య అధికారి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడప క్లాక్ టవర్ వద్ద, కలెక్టరేట్‌లో ఉన్న ఆప్కో విక్రయశాల, పులివెందుల, రాయచోటి, కోడూరు, రాజంపేటలో ఉన్న ఆప్కో షో రూమ్‌లలో ఈ డిస్కౌంట్ అవకాశం ఉందని తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఆప్కో షోరూమ్‌లు తెరచి ఉంటాయని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలు ధరించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.

పారదర్శకంగా బదిలీలు

ప్రజాశక్తి - కడప : పారదర్శకంగా సచివాలయ సర్వేయర్ ఉద్యోగుల బదిలీలు నిర్వహించాలని, ఈ అంశానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులున్నా పరిశీలిస్తామని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. సచివాలయ సర్వేయర్ల బదిలీలకు సంబంధించి సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలపై కలెక్టర్ వెంటనే స్పందించారు. సచివాలయ సర్వేయర్ ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా జరగాలని, ఈ అంశానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ఉన్న పరిశీలించడం జరుగుతుందని, బదిలీలలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జెసిని కలెక్టర్ ఆదేశించారు.

అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలి

ప్రజాశక్తి- కడప అర్బన్ : ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాఠశాలలో ఈనెల 10న నిర్వహించ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో విట్నస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారిచేత వీడియోలు తీయించి అప్‌లోడ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల విద్యాభివృద్ధి మీద, పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల మీద మాట్లాడుకోవడానికి 17 రకాల కమిటీలు, ఫొటోల అప్‌లోడ్‌లు, విట్నస్ అధికారులు ఇంత తతంగం అవసరమా? అని తెలిపారు. పిటిఎం కార్యక్రమాన్ని డాక్యుమెంట్ కార్యక్రమంగా మార్చడం సరికాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి చర్చించే కార్యక్రమంగా దీనిని మార్చాలని పేర్కొన్నారు. ఒక పక్క విద్యార్థుల ఔట్‌పుట్ కోసం పర్యవేక్షణ అధికారులు పాఠశాలలకు వస్తారని చెబుతూ మరోప్రక్క బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులని తిపుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాల సమయంలో బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను వినియోగించుకునేటట్లు చూడాలని, మెగా పిటిఎంలో విట్నస్ అధికారి నియామకాన్ని తక్షణం రద్దు చేయాలని తెలిపారు. ఇదే వైఖరితో ప్రభుత్వం ముందుకు వెళితే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అభ్యంతరకరం : డిసిసి

ప్రజాశక్తి - కడప : విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ఛార్జీల పెంపుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నటు డిసిసి అధ్యక్షులు ఎన్. డి. విజయ జ్యోతి అన్నారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడు విధించేలా తీసుకుంటున్న చర్యలు అసంబద్ధమని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే రూ.15,485 కోట్ల అదనపు చార్జీలను ప్రజలపై మోపడం వారి విశ్వాసాన్ని ద్రోహం చేయడమేనని ఆరోపించారు. వెంటనే స్మార్ట్ మీటర్ల అమలు, విద్యుత్‌ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. **వై.ఎస్.షర్మిల రెండు రోజుల జిల్లా పర్యటన..** పిసిసి అధ్యక్షులు వై.ఎస్. షర్మిల ఈనెల 7, 8వ తేదీలలో జిల్లాలో పర్యటించనున్నట్లు విజయ జ్యోతి తెలిపారు. 7న మధ్యాహ్నం 12:30 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కడపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు అని తెలిపారు. 8న మంగళవారం ఉదయం 7:30 గంటల నుండి 9:30 గంటల వరకు ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌ను సందర్శించి, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని ఆయన సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పుష్పాంజలి ఘటిస్తారన్నారు. అనంతరం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు తిరిగి కడపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారన్నారు.

క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని శ్రీ చైతన్య పాఠశాల ఎజిఎం రమణయ్య, సిఐ శంకర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని శ్రీ చైతన్య బాలికల పాఠశాల కడప -7 విద్యార్థులు గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల నుంచి సికె దిన్నె పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనంతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రతి కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థలు ముందు ఉంటాయాని చెప్పారు. విద్యార్థులు అందరూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేందుకు కష్ట పడి చదవాలని కోరారు. అనంతరం పాఠశాల సిబ్బంది సిఐ శంకర్ నాయక్, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ బాస్కర్ రావు, ప్రిన్సిపల్ నాగలక్ష్మిరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిపై ట్రోలింగ్ తగదు

ప్రజాశక్తి - కడప

హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. న్యాయవ్యవస్థ పటిష్టతకు భంగం కలిగించే ఇలాంటి ట్రోలింగ్ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి వారిపై హైకోర్టు వారు సుమోటోగా కేసులు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. న్యాయమూర్తులు వారి రాజ్యాంగ విధులను నిష్పక్షపాతంగా, నిర్భయంగా నిర్వర్తించేందుకు విఘాతం కలిగించే ఈ పబ్లిక్ ఫ్లాట్ ఫామ్ చేష్టలు ఆమోదయోగం కాదని, న్యాయవ్యవస్థ స్వతంత్రతపై దాడి చేయడమే అవుతుందని తెలిపారు. ఏవైనా గ్రీవెన్స్ ఉంటే దానికి సంబంధిత న్యాయవేదికల ద్వారా వ్యక్తం చేయవచ్చు, అంతేకానీ ఇలా ట్రోల్ చేయడం సరైంది కాదని అన్నారు. ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఉలికిపాటు!

ప్రజా దృష్టి

రాయచోటిలో ఉగ్రవాదుల కదలికలు వెలుగులోకి రావడం ఉలికిపాటుకు గురిచేసింది. మూడు దశాబ్దాలుగా ఉగ్రవాదులు కదలికలు బయటపడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పోలీసు, ఇతర నిఘా వ్యవస్థలు గుర్తించలేకపోవడం చకితులను చేస్తోంది. ఎటిఎస్, ఐబి స్థాయి ఉన్నతాధికారులు పకడ్బందీగా నిఘావ వేసి గుర్తించే వరకూ ఉగ్రవాదుల కదలికలను పోలీసు యంత్రాంగం గుర్తించలేకపోవడం ఏమిటనే చర్చ నడుస్తోంది. ప్రతిఏటా హిందూ, ముస్లిముల ఉత్సవాలు, ఊరేగింపులు, ఇతర సాంస్కృతిక పండుగల సమయంలో రాయచోటి కేంద్రంగా మతతత్వ సంస్థలు ఏదోఒక ఉద్రిక్త సంఘటల్ని సృష్టించడం, పోలీసులు జోక్యం చేసుకుని సర్దుబాటు చేయడం పరిపాటి. ఎటిఎస్, ఐబి వంటి నిఘా సంస్థలు నెలల తరబడి రాయచోటిలో నిఘా వేసి ఉగ్రనాగులను అదుపులోకి తీసుకోవడం ఊపిరిపోసింది. లేని పక్షంలో ఉగ్రవాదులు ఎటువంటి దశ్చర్యలకైనా తెగబడి ఉంటే పరిస్థితి ఏమిటనే వాదన వినిపిస్తోంది. పట్టుబడిన ఉగ్రనాగులు తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో మూడు దశాబ్దాల కిందటి నుంచి పేలుళ్లకు పాల్పడుతూ రావడం క్షంతవ్యం కాని నేరం. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ నిఘా, పోలీస్ వ్యవస్థల పనితీరు మరింత మెరుగు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. రెండ్రోజుల కిందట రాయచోటి నియోజకవర్గ పరిధి లోని సంబేపల్లి మండల పరిధిలోని ఓ పాఠశాలకు చెందిన విద్యార్థులను కొంతమంది తాగుబోతులు కర్రలు తీసుకుని పాఠశాలలోకి వెళ్లి చేతులు విరిగేలా కొట్టారు. తాగుబోతులు పాఠశాలలోకి కర్రలు తీసుకెళ్లడమేమిటి, కర్రలతో వెళ్తుంటే పాఠశాలకు చెందిన సిబ్బంది ఏమి చేస్తున్నారు. ఇంతటి దారుణమైన ఘటనకు బాధ్యులు ఎవరు, ఎక్కడి వెళ్లారు, ఏమి చేస్తున్నారో తెలియాల్సి ఉంది. ఇళ్ల దగ్గర పిల్లలకు రక్షణ ఉండదనే ఉద్దేశంతో తల్లిదండ్రులు పాఠశాలలకు పంపించడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో పాఠశాలలోనే భద్రత లేదు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం ఏమిటి, ప్రభుత్వ పాఠశాలల్లో రక్షణ లేకపోతే ప్రభుత్వ పాఠశాలల మనుగడ ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది. జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలల్లో భద్రతకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫ్రీహోల్డ్ భూముల మ్యుటేషన్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో చింతకొమ్మదిన్నె తహశీల్దార్ పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిన సంగతి తెలిసిందే. తాజాగా వీరబల్లి మండలంలో ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారం వెలుగు చూశాయి. ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారంపై సీరియస్‌గా దృష్టి సారించి, పదేపదే అవకతవకలకు పాల్పడుతున్న తహశీల్దార్ స్థాయి అధికారులను సర్వీస్ నుంచి తొలగించడం, డీమోట్ చేయడం వంటి శిక్షలు విధిస్తే ఇటువంటి భూముల అవకతవకలకు అవకాశం లేకుండా పోతుందనే వాదన వినిపిస్తోంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి


అల్పాహారం అందిస్తున్న సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

అనాథల పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి - వేంపల్లె

సమాజంలో నిరాశ్రయులైన అనాథల పట్ల శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చెప్పారు. వైసిపి కార్యకర్త కసిరెడ్డి ఇంద్రసేనారెడ్డి జయంతి సందర్భంగా శనివారం స్థానిక మధర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో పుల్లయ్య తోటకు చెందిన నగేష్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల ప్రేమాభిమానాలు లేని అనాథలకు సేవా చేయడం భాగ్యంగా భావించాలని తెలిపారు. అనాథ వృద్ధశ్రమాలతో నిరాశ్రయులైన వారు ఆశ్రమం పొందుతున్నారన్నారు. కసిరెడ్డి ఇంద్రసేనారెడ్డి మన మధ్యలో లేనప్పుటికీ అతని పేరు మీద వృద్ధులకు చేయూతనివ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు రాచినేని వేణుగోపాల్, కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, నగేష్, వాసుదేవరెడ్డి, బ్రాహ్మ, భూషణ్, దివాకర్ రెడ్డి, యోగ, గౌతమ్, రామకృష్ణారెడ్డి, శివ, శ్రీను పాల్గొన్నారు.


గేట్ మీటింగ్ నిర్వహిస్తున్న ఆర్‌టిసి ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఆర్‌టిసి ఉద్యోగుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక డిపో వద్ద గురువారం గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు బివిపి రెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగులందరికీ ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలన్నారు. ఖాళీ ఉన్న 10 వేల సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. పెండింగ్ డిఎ బకాయిలు చెల్లించాలన్నారు. 11వ పిఆర్‌సి 24 నెలల బకాయిలను ఆర్‌టిసి ఉద్యోగులకు వెంటనే చెల్లించాలన్నారు. 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, టెర్మినల్ ఎన్‌క్యాష్‌మెంట్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పిఎన్‌పి రెడ్డి, ఆర్ ఎస్ రెడ్డి, వెంకటేష్, రామలింగారెడ్డి, శివ, శంకర్‌రెడ్డి, బిసి శేఖర్, మక్బూల్ బాష, విఆర్‌ఎన్ రెడ్డి, బివి రమణ,డివిఎస్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,రాయుడు, ఎన్‌వి సుబ్బయ్య, ఆర్డిబాబు, అనీష్, పార్వతమ్మ, సుప్రజ, లీలావతి, ఇమాంబి, పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి

- యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండని యూనియన్ బ్యాంక్ మేనేజర్ బొలిశెట్టి ప్రసాద్ సూచించారు. మండలంలోని గొరిగనూరు గ్రామ సచివాలయంలో శనివారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి తదితర పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల మోసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే తక్షణమే స్పందించి బ్యాంకు అధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ, బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంచి ఫలితాల సాధనకు అవగాహన

ప్రజాశక్తి - వేంపల్లె

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు అన్ని ట్రిపుల్‌ఐటిల్లో పనిచేస్తున్న బోధన సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో ఈనెల 4, 5 తేదీల్లో రెండు రోజులపాటు అంతర్గత నాణ్యత హామీ విభాగం ఆధ్వర్యంలో సమగ్ర వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో వనరుల వ్యక్తిగా జలంధర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ తంగేళ్లపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా బోధన సిబ్బందికి ఒబిఇ సూత్రాలు అమలుపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒబిఇ ప్రధాన భావనలు, ఆధునిక విద్యలో ప్రాముఖ్యత, పాఠ్యాంశాల రూపకల్పన, మూల్యాంకన పద్ధతులు, ఆశించిన అభ్యాస ఫలితాలను సాధించడంలో అధ్యాపకుల పాత్రపై లోతైన సెషన్లను అందించారు. నాణ్యత కేంద్రీకృత విద్యా వాతావరణాన్ని పెంపొందించడానికి అధ్యాపకులకు తాజా బోధనా పద్ధతులను అందించడానికి సంస్థ నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు. అవగాహన కార్యక్రమం ద్వారా ఆర్జీయూకేటీలో విద్యా నైపుణ్యం విద్యార్థి-కేంద్రీకృత అభ్యాసానికి గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఆర్జీయూకేజీ పరిధిలోని నాలుగు ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో నుండి అధ్యాపక బృందం ఈ వర్క్‌షాప్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, డీన్ కోటేశ్వరి, కో-ఆర్డినేటర్ పి.నాగరాజు, నాలుగు ట్రిపుల్‌ఐటిల అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -చాపాడు (మైదుకూరు)

ప్రజా ప్రతినిధుల నుంచి సభ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు తెలిపారు. స్థానిక మండల సభ భవనంలో శనివారం ఎంపిపి థామస్ అధ్యక్షతన వైదుకూరు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ పూర్తిస్థాయిలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయలేదని ప్రజాప్రతినిధులు సబ దృష్టికి తెచ్చారు. విత్తనాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన అర్హుల జాబితా అందుబాటులో ఉందన్నారు. మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎపి రవీంద్ర మాట్లాడుతూ రైతులు యార్డు ఆధ్వర్యంలో ఉన్న గౌడౌన్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్తాకు కేవలం రూ.3 మాత్రమే చెల్లించి గిట్టుబాటు ధర వచ్చినప్పుడు అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎంపిటిసిలు, సర్పంచులు గ్రామాలలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి లక్ష్మీ ప్రసన్న, మండలస్థాయి అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు

ఎక్స్‌ప్రెస్ హైవేలో పంట కాలువలు కనుమరుగు

కెసి కెనాల్‌కు నీరు ఇస్తే పంట పొలాలకు చేరేదెలా.. ఉపకాలువలు ఏర్పాటు చేయాలని వినతి


జడ్జిగారికొట్టాల సమీపంలో రోడ్డు నిర్మాణంలో పూడిన కాలువ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ పనులతో కెసి కెనాల్ ఉపకాలవలు చాలా వరకు కనుమరుగయ్యాయి. శ్రీశైలం రిజర్వాయర్లో నీటిమట్టం క్రమేపీ పెరుగుతుండడంతో రానున్న రోజుల్లో కెసి కాలువకు నీటిని విడుదల చేస్తారని రైతుల్లో చర్చ ప్రారంభమైంది. అందుకు అనుగుణంగా ఉప కాలువల్లో నీరు ఎలా పంట పొలాలకు చేరుతుందనే ఆందోళన రైతుల్లో నెలకొంది. మండల పరిధి సిద్ధారెడ్డిపల్లె, సోమాపురం, బద్రిపల్లె, కేతవరం, అల్లాడుపల్లి గ్రామాల వద్ద రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ గ్రామాలు పూర్తిగా కెసి కెనాల్ కాలువలు ఆధారంగా వ్యవసాయ పనులు చేపడుతున్నారు. ఈ గ్రామాల పరిధిలో సుమారుగా 6వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు ఉన్నాయి. కెసి ఉపకాలవలు ఈ రోడ్డు నిర్మాణంలో దెబ్బతినడంతో ప్రస్తుతం కెసి కాలువలకు నీటిని విడుదల చేస్తే ప్రవహించే అవకాశం లేకుండా పోయింది. రోడ్డు నిర్మాణం చేపట్టే సమయంలో కల్వర్టులు, పైపులైన్, కాలువలను ఏర్పాటు చేశారు.. అయితే వీటికి ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయకుండా అలానే వదిలేశారు. ప్రస్తుతం వర్షం పడి నీరు విడుదల అయితే ప్రవహించేందుకు అవకాశం లేదు. ఆగస్టు మొదటి వారంలో ప్రతి ఏడాది కెసి కాలువలకు నీటిని విడుదల చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటిమట్టం జూన్ చివరి నాటికే చాలా వరకు వచ్చి చేరింది. ఇప్పటికే రైతులు కూడా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు చేపట్టి విత్తనాలు సేకరిస్తున్నారు. కాబట్టి అధికారులు స్పందించి కెసి ఉపకాలవల్లో పూడికతీత పనులు చేపట్టి ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగు చేసే రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


సిద్ధారెడ్డిపల్లె వద్ద రోడ్డు విస్తరణలో దెబ్బతిన్న కల్వర్టు

రోడ్డు పనులు పట్టని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో అర్థాంతరంగా నిలిచిపోయిన రోడ్ల పనులను కూటమి ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వేంపల్లెలో అర్థాంతరంగా నిలిచిపోయిన రోడ్ల విస్తరణ పనులను, భూగర్భ డ్రెయినేజీ కాలువలను వారు పరిశీలించారు. రోడ్డు మధ్యలో టెంకాయ చెట్టు మొక్కను నాటారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ఎమ్మెల్యేగా జగన్ మోహన్‌రెడ్డిని గెలిపిస్తే పత్తా లేకుండా పోయారని విమర్శించారు. జగన్ ఎమ్మెల్యేగా గెలిచి కూడా ప్రజలకు ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. పేరు గొప్ప-ఊరు దిబ్బగా వేంపల్లి మారిందని తెలిపారు. వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. 50 వేల జనాభా కలిగిన వేంపల్లె మండ లంలో వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె, పెండ్లిమర్రి మండ లాలకు వేంపల్లె కూడలిగా ఉందన్నారు. నిత్యం రద్దీగా ఉంటుందని చెప్పారు. ట్రాఫిక్ కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యేగా జగన్ తన నియోజకవర్గ సమస్యల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బెంగళూరు-తాడేపల్లి షటిల్ సర్వీస్‌తోనే జగన్‌కు సరిపోయిందన్నారు. కార్యక్ర మంలో వేంపల్లె, చక్రాయపేట, వేముల, మండల శాఖల అధ్యక్షులు రామకృష్ణ, రామాం జనేయరెడ్డి, వెంకటేష్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వేమారాజా, బద్రి, రాఘవయ్య, రమణ, వేమయ్య, సాయి, వేముల మాబు, ద్వారక, ఆంజనేయులు నాయక్, నరేంద్ర, గంగాధర్ రెడ్డి, ఖాదర్, రమేశ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


రోడ్డు పనులను పరిశీలించి టెంకాయ మొక్క నాటుతున్న తులసిరెడ్డి, నాయకులు

రాష్ట్ర స్థాయిలో తొలిసారి పౌల్ట్రీ రంగంలో ఉచిత శిక్షణ

- సహాయ సంచాలకులు గీతాప్రియ

ప్రజాశక్తి - చాపాడు

పశుసం వ ర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతి ష్ఠాత్మకంగా ఎపి స్టేట్ హేచరీ పౌల్ట్రీ రం గంలో 10,000 మం దికి ఉచిత శిక్షణ కార్య క్రమం ప్రారం భిం చినట్లు సహాయ సంచాలకులు (కోళ్ళ విభాగం) డాక్టర్ ఎల్.గీతప్రియ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా పి4 మోడల్ ద్వారా ఒక ప్రతిష్టాత్మకమైన పెరటి కోళ్ల శిక్షణ ఇస్తు న్నా మన్నారు. గ్రామీణ జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ కేంద్రం ద్వారా ఎస్‌హెచ్‌జీ మహి ళలు, ఎఫ్‌పిఓ రైతులు, గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ జీవనోపాధికి పునాది వేస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పశుసంవర్ధక శాఖ ద్వారా అధికారికంగా గుర్తింపు పొందిన యూనిట్ నాలెడ్జ్ సెంటర్‌గా కడప రాష్ట్ర స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపును సాధిం చిందన్నారు. ఈ శిక్షణ ద్వారా పెరటికోళ్ల పెంపకం, సాంకేతికత, వ్యాధి నియంత్రణ, మార్కెట్ లింకేజెస్ వంటి అనేక అంశాలను ప్రాక్టికల్‌గా నేర్పిస్తామన్నారు. తద్వారా గ్రామీణ జీవనోపాధికి పునాది ఏర్పడుతుందన్నారు. ఎపి స్టేట్ హేచరీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ శిక్షణ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఆహార భద్రత, ఉపాధి అవ కాశాలు, మహిళా సాధికారతకు దోహద పడుతుందన్నారు. ప్రధానంగా గ్రామీణ మహి ళలు, యువతలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు వ్యవ సాయంతోపాటు కోళ్ల పెంపకాన్ని ఉపాధి మార్గంగా మార్చు కోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు విని యో గించుకోవాలని ఆమె కోరారు. గ్రామీణ ఆదా య మార్గాల్లో నూతన దారులు సృష్టించే ఈ శిక్షణ ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారికి ఊటుకూరు పరిశోధన కేంద్రంలో ఒకరోజు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు స్థానిక పశు వైద్యశాలల్లో, కడప కార్యాలయంలో సంప్రదించాలని గీతాప్రియ సూచించారు.



సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెలో పాల్గొంటాం


సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 9న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని సిఐటియు నాయకులు హెచ్చరించారు. ఆ మేరకు శనివారం సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్‌కుమార్, ఆసుపత్రి యూనియన్ గౌరవ అధ్యక్షులు రాఘవ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కుటుంబాలు బతకాలంటే కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకం కింద పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. కార్మికులకు బకాయి ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రతి నెల జీతాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి యూనియన్ అధ్యక్షులు రత్తమ్మ, ప్రధాన కార్యదర్శి కళావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు, సహాయ కార్యదర్శి గంగాధర్, కోశాధికారి మహేష్, కమిటీ సభ్యులు దస్తగిరి, ప్రసాద్, మరియమ్మ, దేవి, జ్యోతి, కార్మికులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ.. అంటే మోసం గ్యారెంటీ

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

బాబు ష్యూరిటీ.. అంటే మోసం గ్యారెంటీ అని వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మైదుకూరు వైసిపి కార్యాలయంలో శనివారం వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎస్.రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సర్వసభ్య సమావేశం, రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ గురించి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఎంత మేర నెరవేర్చారు అని ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినా ఏ ఒక్క పథకం అమలు చేయకుండా వైసిపి నాయకులు, సానుభూతిపరులపైఅక్రమ కేసులు అమలు చేయడంలో ముందుందని విమర్శించారు. అనంతరం నాయకులు క్యూఆర్ కోడ్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో వైదుకూరు నియోజకవర్గ పరిశీలకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు మదీనా దస్తగిరి, ఆర్‌వి సుబ్బారెడ్డి, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, ఎగాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

వైద్యులు ప్రాణదాతలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వైద్యులు ప్రాణదాతలు అని పలువురు పేర్కొన్నారు. డాక్టర్ బిసి రాయ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఐఎంఎ భవన్‌లో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనారోగ్యం పాలైనప్పుడు వైద్యులు దేవుని రూపంలో కనిపిస్తారని, వీరిని గౌరవించి, వారి సేవలు పొందాలని పలువురు పేర్కొ న్నారు. అనంతరం సీనియర్ వైద్యులు డాక్టర్ బుసిరెడ్డిని సన్మానించారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులుగా నియమితులైన డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ త్యాగరాజరెడ్డి, కార్యదర్శి డాక్టర్ సాయిప్రసాద్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.



డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న వైద్యులు

మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని హోమియోపతి కళాశాల వద్ద ఎఎస్ఆర్ నగర్‌లో వెలసి ఉన్న పీర్ల చావిడి మకాన్ లో పవిత్రమైన మొహరం పండుగను పురస్కరించుకుని పీర్ల చావిడి కార్యక్రమాన్ని నిర్వాహకులు ఎస్.మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల చావడి పండుగ నిలుస్తుందన్నారు. 22 ఏళ్లుగా పీర్ల పండుగను నిర్వహించడం ఎంతో అభినం దనీయమన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీర్ల చావిడి కమిటీ సభ్యులు, హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


ప్రార్థన చేస్తున్న సయ్యద్ సలావుద్దీన్


ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం తన నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వారి సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. సంబంధించిన అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడుతూ వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాసంక్షేమం కోసం పని చేస్తున్నారన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించడానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు.

నీతులు వల్లించడంలో మాజీ ఎమ్మెల్యే దిట్ట

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తనేదో నీతి వంతుడైనట్లు.. నీతులు వల్లించడంలో దిట్ట అని మాజీ టిడిపి ఇన్‌ఛార్జి ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ రాచమల్లు, ఆయన పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు పదేపదే ఓటమి తప్పదన్నారు. గతంలో ఎన్నో చెప్పిన మాటలు ప్రజలకు నమ్మబలికే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారని తెలిపారు. రెండు సెంట్ల స్థలంలో ఇళ్లు నిర్మించి ఇంటి తాళాలు ఇస్తామని. అలా చేయకుంటే పోటీ చేయబోనని చెప్పిన రాచమల్లు ఒక్క ఇల్లయినా కట్టారా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో తెలుగు దేశం జెండా ఎగరనీయనని అన్నారని, అయితే ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. ప్రజలు రాచమల్లును ఎప్పటికీ నమ్మరని అన్నారు. ఇప్పటికైనా పగలు ప్రతీకారాలు అనుకోకుండా ప్రజలను ప్రేమించడం అలవాటు చేసుకొని ప్రొద్దుటూరు అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రొద్దుటూరు అభివృద్ధికి లోకేష్ సుముఖత చూపారన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా ప్రొద్దుటూరులోపాదయాత్ర సజావుగా జరగనీయకుండా రాచమల్లు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని తెలిపారు. తను లోకేష్‌ను కలిసిన సందర్భంగా ప్రొద్దుటూరు అభివృద్ధిలో పాలుపంచుకుంటానని, ఏ అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే తగిన నిధులు విడుదల చేయిస్తాని ఆయన హామీ ఇచ్చారని ప్రవీణ్ పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



ఎసికి చెక్కును అందజేస్తున్న దాత వెంకటరమణ

నిత్యాన్నదానానికి రూ.50 వేలు వితరణ

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామి నిత్యాన్నదానానికి దాత వేమా వెంకట రమణ రూ.50 వేలు వితరణ చేశారు. శనివారం వేంపల్లె గ్రామానికి చెందిన ఎపిజిబి విశ్రాంతి ఉద్యోగి వేమా వెంకట రమణ, ఆయన సతీమణి వేమా నారాయణమ్మ ఎసి వెంకట సుబ్బయ్యకు రూ.50 వేలు చెక్కును అందజేశారు. నిత్యాన్నదానానికి ఆర్థిక సాయం చేయడం సంతోషకరమని వెంకట సుబ్బయ్య తెలిపారు. దాత కుటుంబ సభ్యులను దేవస్థానం తరుపున ప్రధాన అర్చకులు కేసరి స్వామి సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గండి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటస్వామి, ప్రధాన అర్చకుడు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకుడు రాజా స్వామి, సూపరింటెండెండ్ సుభాష్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మైదుకూరుకు చెందిన ఎస్ఎల్ఆర్ హాస్పిటల్ వైద్యులు మూలే రామ అనిల్‌కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు. గుండె, ఊపిరితిత్తులు, షుగరు, బిపి, సాధారణ రక్త పరీక్షలు ఉచితంగా చేసి మందులను అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.

ఘనంగా మొహరం వేడుకలు

ప్రజాశక్తి - ముద్దనూరు

మొహరం సందర్భంగా శనివారం కులమతాలకు అతీతంగా ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముద్దనూరు, డిఎన్ పల్లె, మంగపట్నం, దేనేపల్లె, ఉప్పలూరు, యామవరం, కోనాపురం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముద్దనూరులో అబ్దుల్ ఖాదర్ (ఫేమస్ బ్రదర్స్) ఇంటి వద్ద నుంచి స్వాముల వారికి చదివింపులు తీసుకుని మెయిన్ బజార్ నుండి పీర్లు చావిడికి చేరుకున్నాయి. కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆదివారం తెల్లవారుజామున భక్తులు అగ్ని గుండంలో నడిచి, సాయంత్రం పీర్లను ఏటికి తరలిస్తారు. కమిటీ సభ్యులు, ప్రజలు, ముస్లింలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమని గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్, టిడిపి యువ నాయకుడు సింగారెడ్డి శివకృష్ణారెడ్డి తెలిపారు. చింతలమడుగుపల్లెలోని 8వ సచివాలయంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి నంద్యాల కొండయ్య, డిజిటల్ అసిస్టెంట్ మల్లేష్ నాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట కిరణ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ బేబి, ఎఎన్ఎం అంజనమ్మ, మహిళా పోలీసు మాధవిలత బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం వారిని శివకృష్ణారెడ్డి శాలువతో సత్క రించారు. కార్యక్రమంలో కమటం హరికుమార్‌రెడ్డి, నల్లమేకల రామాం జనేయులు, సింగారెడ్డి చిన్న ఓబుళరెడ్డి, గణేష్ పాల్గొన్నారు.


ఉద్యోగులను సన్మానిస్తున్న గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ రవికుమార్